# ఆ రాత్రి వారు వృథా చేసిన ఆఖరు క్షణం

సూర్యదేవర రామ్ మోహన్



ఉదయం పదకొండు గంటల సమయం. బాబు వాళ్లింట్లో సందడి ఎప్పటిలానే ఉంది. బిజినెస్ బాబుకి చక్కని రూపవతి, గుణవతి అయిన భార్య. వెన్నెల్లు వెదజల్లే ముద్దులొలికే పాప పేరు వెన్నెల.

బాబు వాళ్ల కుటుంబంతో పాటు ఫ్యామిలీ ఫ్రెండ్ విజయ్, గిరి అందరూ హాలీడే ఎంజాయ్‌మెంట్ కోసం బాబు వాళ్లింట్లోనే సిటింగు వేసారు సాయంత్రం వరకూ కబుర్లు, కార్డ్స్‌తో సరదాగా గడిచిపోయింది.

సాయంత్రం డిన్నర్ విజయ్ ఇస్తాననటంతో అందరూ వెళ్దామని నిర్ణయించుకున్నారు

అందరూ స్నానాలు చేసి, దగ్గర్లోనే ఉన్న బ్లూఫాక్స్‌కి కాలినడకన బయలుదేరారు సమయం రాత్రి 9 గంటలు కావస్తుంది

సిటీలో విలాసవంతమైన రేస్టారెంట్స్‌లలో బ్లూఫాక్స్ ఒకటి సాయంత్రం పూలతోటల నుంచి తెచ్చి టేబుల్స్‌పైన ఫ్లవర్‌వాజ్‌లో అమర్చిన పూల-గుత్తులు తాజా సువాసనలు వెదజల్లుతున్నాయి

డిమ్‌లైట్, మంద్రస్థాయిలో ఆఫ్రికన్ కాంగో డ్రమ్స్ మ్యూజిక్ అలలు అలలుగా వ్యాపిస్తుంది రెస్టారెంట్ అంతా బాబు వాళ్లంతా కార్నర్‌లో ఓ టేబుల్‌ను ఆక్రమించారు

పరిచయం ఉన్న బేరర్ పలకరింపుగా నవ్వి మోనూ అందించాడు. వినయంగా, ఎయిర్ ఇండియా మహారాజులా ముందుకు కాస్త వంగి ఆ షంగటంలో వృత్తి ధర్మం ఉండవచ్చు, టిప్ తక్కువ వేయకుండా ఉండేందుకు పెట్టే మొహమాటం ఉండవచ్చు

మిసెస్ బాబుకి గుత్తి వంకాయ కూర, ఆవకాయ దగ్గర్నుండి, చైనీస్ చౌచౌ వరకూ అన్ని వంటకాల గురించి తెలుసు. అందుకే ఆమె ఆర్డరివ్వటం జరిగింది.

బాబు మూడు బీర్స్‌కి ఆర్డరిచ్చాడు. బాబు, విజయ్ లిమిటెడ్‌గా డ్రింక్స్ తీసుకుంటారు. ఆ మూడు బాటిల్స్ వాళ్లిద్దరికేనా? ఇది గిరిధర్ సందేహం. గిరికి బీరు, బ్రాంది అలవాటు బొత్తిగా లేదు. అది కొత్తగా చేసుకోవాలన్న కోరిక అసలు లేదు.

ఎప్పుడూ లేని బాబు, బీరు తీసుకోవాల్సిందే అంటూ ఇరుకున పెట్టటం గిరికి మనస్తాపం కలిగించింది. పవిత్రమైన ఫ్రెండ్‌షిప్‌ను బీరు త్రాగటంతో ముడిపెట్టడం గిరికి బొత్తిగా ఇష్టంలేదు.

ప్రాణానికి ప్రాణంగా చూసుకునే స్నేహాన్ని ఒక వ్యసనంతోగాని, ఓ ఆడదానితోగాని– ఆమెకు సంబంధించిన కోర్కెతోగాని, డబ్బుతోగాని ముడిపెట్టటం గిరికి నచ్చదు.

ఆర్డరిచ్చిన బీరు, డిషెస్ వచ్చాయి. సమయం కబుర్లతో ఉరుకులు పెడుతుండగా పక్క టేబిల్ దగ్గరకు ముగ్గురు స్త్రీలు, ఇద్దరు మగవారు వచ్చారు.

అలవోకగా అటువైపు చూసిన మిసెస్ బాబు వెంటనే "సినీ నటి మిసెస్ మాలిని వచ్చింది" అంది ఉద్వేగంగా.

వెంటనే అందరూ అటువైపు చూసారు. అందరిలోనూ ఆశ్చర్యం, ఆనందం, ఆతృత తొంగిచూసాయి.

మాలిని తెలుగు చిత్ర పరిశ్రమను ఏలుతున్న ఏకైక నటి– ఆమె ప్రతి చిత్రం ప్రేక్షకులకు గొప్ప అనుభూతి. చక్కని నటనా వైదుష్యం, హావభావ ప్రకటనలతో పాటు, తీర్చి దిద్దినట్టున్న అవయవ సంపద ఆవిడ సొత్తు.

మరి అంతటి నటి పబ్లిక్ లైఫ్‌లోకి రావటమే వింత. అందునా బార్‌కు రావటం మరీ వింత.

నటి మాలిని పక్కన ఆమె భర్త, ఎదురుగా తల్లి, ఆ పక్కన ఫ్రెండు, ఆవిడ భర్త. భర్త ఫ్రెండు కూర్చున్నారు.

సాధారణంగా సినీ నటులన్నా, క్రికెట్ ప్లేయర్లన్నా సామాన్య ప్రజానీకానికి పిచ్చి క్రేజ్. బాబు వాళ్ల మిత్ర బృందంలో క్రేజ్ ఎవరికీ లేకున్నా, క్యూరియాసిటీ మాత్రం వుంది.

నవ్వుతూ, నవ్విస్తూ, ఎదుటివారి మూడ్స్‌ని, మనస్తత్వాల్ని అర్థం చేసుకుని మెలగటంలో మిసెస్ బాబు చాలా గొప్పది.


విలక్షణమైన వ్యక్తిత్వం, ఎవరి అహంకారానికి, ఇగోకి లొంగని ఆత్మ విశ్వాసం ఆమె సొత్తు. ఆమెకు అప్పుడప్పుడు చిన్న చిన్న ప్రాక్టికల్ జోక్స్ వేయటం చాలా సరదా.

సాధారణంగా అందరికీ సినీ నటిపై వుండే క్రేజ్ కొద్దీ, బార్‌లో వున్న వాళ్లంతా నటి మాలిని వైపు చూస్తుంటే, ఆమె భర్త మాత్రం బార్‌లో ఉన్న ఇతర అమ్మాయిల వైపు చూస్తున్నాడు. అదిగో అదే సమయంలో మిసెస్ బాబులో చిన్న చిలిపి ఆలోచన.

అలవోకగా నటి మాలిని వైపు చూస్తున్న మిసెస్ బాబు కొద్దిగా కళ్లు తిప్పి మాలిని భర్త వైపు చూసింది. అదే సమయానికి అటువైపే చూస్తున్న మాలిని భర్త, మిసెస్ బాబుకి చిక్కిపోయాడు.

ఆ వెంటనే మిసెస్ బాబు మాలిని భర్తను చూస్తూ పలకరింపుగా ఓ చిరునవ్వు నవ్వింది. అతనూ హుషారుగా నవ్వాడు. ఇదంతా ఓ క్షణంలో జరిగిపోయింది. ఇలా మూడుసార్లు జరిగింది.

ఇది గమనించిన నటి మాలినిలోని అహం, అసూయ, ఇన్‌ఫీరియారిటీ కమ్ముకుంది. తనభర్త తను పక్కనుండగా మరో స్త్రీని, అది తనలా నటికాని, ఎందులోనూ గొప్పకాని ఓ సాధారణ స్త్రీని చూసి నవ్వటం ఆమెకి పుండుమీద కారం రాసినట్లయింది.




* * * *

ఆ రాత్రి హోటల్ రూము చేరుకున్న నటి మాలిని భర్త డ్రెస్ మార్చుకొని, బెడ్ మీదకు చేరుకోగానే తమకంగా మాలినిని కౌగిలిలోకి తీసుకోబోగా మాలిని తన అసూయను వెళ్లగక్కుతూ- భర్తను విడిపించుకు దూరంగా జరుగుతూ

దూరంగా జరిగిన మాలినిని మరింత దగ్గరకు లాక్కొని కళ్లలో కళ్లుపెట్టి "ఇదే. ఈనాడు నీలో తొంగి చూసిన అసూయే నీలో ఎప్పుడు తొంగి చూస్తుందా? అది నీకై నీవే ఎప్పుడు బయట పెడతావా అని ఎదురు చూస్తున్నాను"

"హేట్సాఫ్ టు దట్ నైస్ లేడీ" అన్నాడు.

విదిలించుకోబోయినా, భర్త కౌగిలిలో అలాగే ఉండిపోయి ఆశ్చర్యంగా చూసింది భర్త వైపు.

"నేను మగవాడిని. మగ వాడిలో ఉండే బలహీనతలు అసూయ, అహం నాలోనూ ఉంటాయనీ తెలుసు. నేను నీవెంట ఉండగానే ఛాలాసార్లు అవసరం లేకున్నా, నన్ను నిర్లక్ష్యం చేస్తూ, ఇతర మగవాళ్లతో మాట్లాడటం, వారితో పార్టీలకు వెళ్లటం. అవన్నీ చూసిన నాలో పొంగే అసూయ. ఈనాడు నీలోను పొంగింది. నీవు ఆడదానివి బయటపడ్డావు; నేను మగవాడ్ని – మధనపడుతూ వస్తున్నాను.

నీ వృత్తిలో, అంటే నటనలో నీవు సహనటులతో క్లోజ్‌గా ఉండటాన్ని వృత్తిధర్మంగా నేనర్థం చేసుకోగలను – లేకుంటే నటిని పెళ్లి చేసుకోక పోదును.

కాని వృత్తిగా కాకుండా ఉండే క్లోజ్‌నెస్ ఇన్నాళ్లు నేనెలా భరించాను? "టేకిట్ ఈజ్!" అన్నాడు భార్య కళ్లలోకి చూస్తూ.

భర్తను ఇప్పుడిప్పుడే ఈ రాత్రే పూర్తిగా చూస్తున్న మాలిని తాను నటి. తాను గొప్పది. తన భర్త తక్కువవాడు అని, ఇన్నాళ్లు తాను చేసిన పనులన్ని కళ్లముందు కనిపించి సిగ్గిల్ల చేసాయి.

మనం ముందుగా మనుష్యులం. ఆ తర్వాత నీవు నటివి. తరువాత నేను విద్యాధికుడ్ని. ఆ తర్వాత భార్యా భర్తలం. మనుష్యులుగా మనకుండే బలహీనతలు మనలో ఉండటం ఆశ్చర్యమేం కాదు.

నాభార్య నాకేసొంతం. నా భర్త నాకేసొంతం. ఇదే హిందూ వివాహ చట్టాన్ని ప్రపంచమంతా గౌరవించేలా చేస్తున్న సూత్రాలు.

కళ్లు తెరిపిన బడ్డ మాలిని గొప్ప నటిగా కాకుండా, నటి అయినందువల్ల వచ్చిన హోదాతో కాకుండా. ఆ ఇగోతో కాకుండా ఓ సాధారణ ఇల్లాలుగా, భార్యలా, ప్రేమగా భర్తను ఆర్తిగా గుండెలకేసి హత్తుకుంటూ. "సారీ డార్లింగ్" అంది. అదే ఆ రాత్రి వారు వృధా చేసిన ఆఖరు క్షణం. □